


ON A MISSION WITH A VISION

| | | | |
|---|---|---|---|
| 1977 | Sri Prakash Vidya Niketan (EM), Tuni | Sri Prkash Vidya Niketan (E.M) Visakhapatnam | 2001 |
| 1982 | S.V. College of Education, Payakaraopeta | Sri Prakash Vidya Niketan (EM), Payakaraopeta | 2002 |
| 1986 | Sri Prakash Junior College, Payakaraopeta | S.V. College of Ele. Teacher Educ. Payakaraopeta | 2005 |
| 1993 | SPACES Degree College, Payakaraopeta | Sri Synergy School, Peddapuram | 2007 |
| 1993 | Sri Prakash Residential Model High School (TM), Payakaraopeta | Sri Prakash Young Achievers, Visakhapatnam | 2007 |
| 1999 | SPACES Institute for P.G. Studies (MCA), Payakaraopeta | Krishna's Pragati Institute of Technology, Rajhmundry | 2008 |
| 2001 | Sri Prakash College of Engineering, Tuni | | |

MILE STONES

SRI PRAKASH
Educational Institutions

RED CONVENT STREET,
TUNI - 533 401
PH : 254511, 254522 (08854)

NH - 5 ROAD,
PAYAKARAOPETA - 531 126
PH : 254533, 254544 (08854)

UPLANDS, ASILMETTA
VISAKHAPATNAM
PH : 5562299, 2719336

visit us at: sriprakash.org
e-mail : sriprakash_educ@yahoo.com


# సేంద్రియ ఎరువులు

అవగాహన - తయారీ విధానం

## రైతు అవగాహనా సదస్సు

02 జూన్ 2006

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సౌజన్యంతో

ఆసక్తిగల రైతులకు అవగాహన కలిగించుటకు

ఒక చిన్ని ప్రయత్నం

SRI PRAKASH agro farms




వివరములకు:
శ్రీ సి. హెచ్. వి.కె. నరసింహారావు B.E.
శ్రీ ప్రకాష్ విద్యా సౌధం,
ఎన్.హెచ్ - 5 రోడ్,
పాయకరావు పేట, విశాఖ జిల్లా
Phone: 254577 (R), 254533, 254544 (O)

## 1. NATURAL BIOZYME

**కావలసిన పదార్థములు** - ఆవు మజ్జిగ = 5.0 లీటర్లు (పెరుగు 2 లీటర్లు, నీరు=3 లీటర్లు) కొబ్బరి కాయలు = 5 - 10 కాయలు (సైజును బట్టి) నీరు 10 లీటర్లు.

**తయారు చేయు విధానం** - సైజును బట్టి 5 నుండి 10 కొబ్బరి కాయలు తీసుకొని కొబ్బరి కోరు తీసి గ్రైండర్‌లో వేసి మెత్తటి పేస్టుగా తయారు చేసి, 10 లీటర్ల నీరు, 5 లీటర్ల ఆవు మజ్జిగ (పెరుగు 2 లీటర్లు, నీరు 3 లీటర్లుతో తయారు చేసినది) కలిపి 5 రోజులు మురగబెట్టవలెను. అనంతరం ద్రావణాన్నివడకట్టవలయును. వచ్చిన ద్రావణాన్ని 1.00 లీటరు తీసుకొని 10 లీటర్ల నీటిని కలిపి మొక్కలపై పిచికారి చేయవలెను.

**ఉపయోగములు** - పువ్వుల మొక్కలలో పువ్వుల ఉత్పత్తి పెరుగుతుంది. కూరగాయల పంటలలో ఆడ పువ్వుల ఉత్పత్తి శాతం పెరుగుతుంది. కూరగాయల పరిమాణం, పండ్ల తోటలలో పండ్ల పరిమాణం పెరుగుతుంది.

## 2. EGG AMINO ACID

**కావలసిన పదార్థములు** - కోడి గ్రుడ్లు - 10 నెంబర్లు నిమ్మకాయలు - 20 నెంబర్లు (లేక పాత్రలో గుడ్లు మునిగేటంతటి రసం)

**తయారుచేయు విధానం** - 2 లీటర్ల పరిమాణం కలిగిన ప్లాస్టిక్ డబ్బా (పొడవు ఎక్కువగా ఉన్నది, మిక్కిలి అనుకూలం) తీసకొని, 10 కోడిగ్రుడ్లు డబ్బాలో వుంచి గ్రుడ్లు పూర్తిగా మునిగే వరకూ నిమ్మరసం డబ్బాలో పోసి 10 రోజులు డబ్బా కదపకుండా మురగ పెట్టవలయును. ఈ పది రోజులలో అవసరం అయినచో నిమ్మరసం గ్రుడ్లు మునిగే వరకూ మరల మరల పోయవలయును. ఈ విధంగా మురిగిన ద్రావణాన్ని కవ్వంతో బాగా కలియ బెట్టవలయును. తయారైన ద్రావణం నుండి 1 మి.లీ. ద్రావణాన్ని తీసుకొని 1.00 లీటరు నీటిని కలిపి పంట పై పిచికారి చేయవలెను.

**ఉపయోగాలు** - ఇది పండ్ల నాణ్యతను, కూరగాయల నాణ్యతను పెంచుటకు ఉపయోగపడుతుంది. (Act as a Bio-stimilent) ఈ ద్రావణాన్ని అన్ని కషాయములతోను, అన్ని ద్రావణాలతోను కలిపి వాడవచ్చును.



## 3. FISH AMINO ACID

**కావలసిన పదార్థములు** - కుళ్ళిన చేపలు - 1.00 కే.జి తురిమిన బెల్లం - 1.00 కే.జి

**తయారుచేయు విధానం** - 1.00 కే.జి కుళ్ళిన చేపలను తీసుకొని చిన్న చిన్న ముక్కలుగా కోసి, దానికి 1.00 కే.జి తురిమిన బెల్లం కలిపి 10 రోజులు మురగబెట్టవలయును. ఈ విధంగా తయారైన ద్రావణానికి 10 లీటర్ల నీరు కలిపి వడకట్టవలయును. వడపోయగా మిగిలిన చేప ముక్కలకు తిరిగి 1.00 కే.జి బెల్లం కలిపి మరల 10 రోజులు మురగబెట్టి, 10 లీటర్ల నీరు కలిపి తిరిగి వడకట్టవలయును. ఈ విధంగా చేప ముక్కలు పూర్తిగా కరిగేపోయే వరకూ(5 నుండి 6 సార్లు) చేయవలయును. ఈ విధంగా తయారు చేసిన ద్రావణం నుండి 100 మి.లీ. తీసుకొని 1.00 లీటరు నీటిని కలిపి పిచికారి చేయవలయును.

**ఉపయోగములు** - పోషక పదార్థముల లోపములను సవరించుటకు ఉపయోగపడుతుంది (N.P.Kలోపములు). కూరగాయల పంటలకు 15 రోజులకు ఒక సారి పంట పై పిచికారి చేసినచో మంచి ఫలితాలు సాధించవచ్చును. ఇతర ద్రావణాలతో కలిపి పిచికారి చేయవచ్చును.

## 4. పంచామృతం -1

**కావలసిన పదార్థములు** - ఆవు పేడ - 1.00 కేజి, గోమూత్రం - 1.00 లీటరు, బెల్లం - 250 గ్రాములు, నీళ్ళు - 10.00 లీటర్లు.

**తయారుచేయు విధానం** - 1 కేజి ఆవు పేడ, 10 లీటర్ల నీరు తీసుకొని దానికి 1 లీటరు గోమూత్రం, 250 గ్రాముల తురిమిన బెల్లం కలిపి, మిశ్రమాన్ని తయారు చేయ్యాలి. ఈ మిశ్రమాన్ని భాగా కలిపి 24 గంటలు మురగ బెట్టిన తరువాత వడపోయాలి. 1 లీటరు ద్రావణాన్ని 10 లీటర్ల నీటితో కలిపి పంట పై పిచికారి చేయ్యాలి. 50-75 లీటర్ల ద్రావణం ఒక ఎకరానికి పెట్టే నీటికి కలపటానికి అవసరం అవుతుంది.

**ఉపయోగములు** - ఈ ద్రావణం చల్లిన పంటలపై పురుగులు వ్రాలవు, ఈ ద్రావణం చల్లిన పంటల ఆకులను పురుగులు తినడానికి ఇష్టపడవు.

## 5. పంచామృతం - 2

**కావలసిన పదార్థములు** - అవు పేడ - 1.00 కేజి, గోమూత్రం - 1.00 లీటరు, బెల్లం - 100 గ్రాములు.

**తయారుచేయు విధానం** - 1 కేజి అవు పేడ, 1 లీటరు అవు మూత్రం కలిపి దానికి 2 వంతుల నీరు కలిపి మట్టి కుండలో పోయాలి. దానికి 100 గ్రాముల బెల్లంతో తయారు చేసిన నీటని కలపాలి. 10 రోజుల వరకూ కుండను మూత పెట్టి ఉంచాలి. 10 రోజుల అనంతరం అ మిశ్రమంలో 20 వంతుల నీటిని కలుపుకొని భద్రపరుచుకొనవలెను. చిన్న మొక్కల పాదుల చుట్టూ 1/2 అంగుళం మట్టిని తీసి, మిశ్రమాన్ని మొక్క పాదుల చుట్టూ వేసి తిరిగి మట్టి కప్పాలి. పండ్ల చెట్లు అయినచో చెట్టుకు సమీపంలో పైకి తేలి కనబడే వ్రేళ్ళకు చుట్టు భాగంలో 1/2 అంగుళం లోతు 1 అంగుళం వెడల్పు చొప్పున త్రవ్వి అందులో 3 లీటర్ల మిశ్రమాన్ని పోసి మట్టితో కప్పవలెను. 15 రోజుల తరువాత గమనించినచో ఆ చెట్టుకు క్రొత్త గుద్దాలు కనబడును. 15 రోజులలో చెట్టు లేదా మొక్కలలో తాజదనం మరియు క్రొత్తదనం కనబడుతుంది.

## 6. బయోలాజికల్ జిబ్రాలిక్ ఏసిడ్

**కావలసిన పదార్థములు** - మజ్జిగ - 5 లీటర్లు కత్తిరించిన అల్ బీజా అమిరా ఆకులు - 1. 00 కేజి. (ALLBEIEAAMERA LEAVES)

**తయారుచేయు విధానం** - 5 లీటర్ల మజ్జిగ తీసుకొని దానికి కత్తిరించిన అల్ బీజా అమిరా ఆకులను 1.00 కే.జి చేర్చి ఐదు రోజుల పాటు మురగ బెట్టి వడపోయాలి. ఈ విధంగా తయారు చేసిన మిశ్రామాన్ని 1 లీటరు తీసుకొని 10 లీటర్ల నీటిని కలిపి పంటలపై పిచికారి చేయ్యాలి.

**ఉపయోగములు** - పండ్ల పరిమాణాన్ని కూరగాయల పరిమాణాన్ని పెంచుటకు ఉపయోగపడుతుంది.



## 7. పంచగవ్యం

**కావలసిన పదార్థములు** -

| | | |
|---|---|---|
| అవుపేడ | - | 5.00 కేజిలు |
| గోమూత్రం | - | 3 లీటర్లు |
| అవుపాలు | - | 2 లీటర్లు |
| అవు పెరుగు | - | 2.00 లీటర్లు |
| అవు నెయ్యి | - | 1/2 లీటర్లు |
| బెల్లం | - | 1 కే.జీ |
| లేత కొబ్బరి నీళ్లు | - | 2.00 లీటర్లు(కొబ్బరి కట్టని కాయలు నుండి తీసుకొవాలి) |
| తాటి కల్లు | - | 2.00 లీటర్లు |

**తయారు చేయు విధానం** - అవు నెయ్యి 1/2 లీటరు తీసుకొని 5.00 కె.జిల అవు పేడతో బాగా కలిపి 4 రోజుల పాటు మురగబెట్టవలయును. ఈ నాలుగు రోజులలోను ప్రతీ రోజు ఒకటి, రెండు సార్లు ఈ మిశ్రమాన్ని బాగా కలియబెట్టవలయును. ఐదవ రోజున ఈ మిశ్రమానికి గోమూత్రం 3 లీటర్లు, అవు పాలు 2 లీటర్లు, అవు పెరుగు 2 లీటర్లు, కొరిన బెల్లం 1.00 కే.జీ, లేత కొబ్బరి నీళ్ళు 2 లీటర్లు, తాటికల్లు 2 లీటర్లు చేర్చి బాగా కలియబెట్టి 15 రోజులు మురగబెట్టి వడపోయవలెను. ఈ విధంగా తయారు చేసిన మిశ్రమం 6నెలల వరకూ నిలువ ఉంటుంది. 200-300 మి.లీ. మిశ్రమానికి 10 లీటర్ల నీటిని కలిపి పంటపై పిచికారి చేయ్యాలి. (10 నుంచి 15 లీటర్ల సొల్యూషన్ ఒక ఎకరం సాగుకు కావలసిన నీటికి కలపాలి).

**ఉపయోగాలు** - పంచగవ్యం కూరగాయల పంటలకు బాగా ఉపయోగపడుతుంది. ఈ ద్రావణం చల్లుట వలన మొక్కలు బాగా పెరుగుతాయి. పురుగులు ఆకులను తినటానికి ఇష్టపడవు. పంట పై పురుగులు వాలటానికి కూడా ఇష్టపడవు.

## 8. పుగాకు -పుల్ల మజ్జిగ

**కావలసిన పదార్థములు** - పుగాకు - 1.00 కే.జీ.
పుల్ల మజ్జిగ - 2.00 లీ. (పెరుగు 1.00 లీటరు + నీరు 1.5 లీటర్లతో తయారు చేసిన మజ్జిగ నాలుగు రోజులు పులియబెట్టినది).

**తయారు చేయు విధానం** - ఒక కే.జీ పుగాకు 2.00 లీటర్ల పుల్ల మజ్జిగలో కలిపి ఒక వారం రోజులు మురగనిచ్చిన తరువాత 15 లీటర్ల నీటిలో కలిపి 10 రోజులకు ఒకసారి కూరగాయల పంటలపై చల్లినచో ఏవిధమైన పురుగు ఆశించదు. కూరగాయల సాగులో ఈ మిశ్రమం భాగ పనిచేస్తుంది.

## 9. బయో ఫంగిసైడ్

**కావలసిన పదార్థములు** - **ఆకులు:-**

అడోడా ఆకులు, వైటెక్స్ నిగూడా ఆకులు, జిల్లేడు ఆకులు, తుమ్మెత్త ఆకులు, వేపా ఆకులు, కలబంద ఆకులు, గానుగ ఆకులు, మునిణి ముష్టి ఆకులు, తూటి ఆకులు, సీతమ్మ వారు ఆకులు

**విత్తనాలు-**

| | | |
|---|---|---|
| వేప గింజలు | - | 1 నుంచి 2 కే.జీలు |
| సీతాఫల్ గింజలు | - | 100 నుంచి 150 నెంబర్లు |
| మారేడు గింజలు | - | 5 - 10 నెంబర్లు నక్స్ వామికా |
| డార్ వామ్ | - | 3.00 కేజీలు |

**తయారు చేయు విధానం** - పైన పేర్కొన్న ఆకులలో రెండు వెరైటీల ఆకులు 2.00 కేజీలు తీసుకొని, బాగా చిన్న, చిన్న ముక్కలుగా కత్తిరించవలెను. ఈ విధంగా కత్తిరించిన ఆకులతో పైన పేర్కొన్న విత్తనాల నుండి ఒక వెరైటీ తీసుకొని బాగా దంచి కలపాలి. దీనికి గోమూత్రం 10 లీటర్లు, ఆవు పేడ 3 కేజీలు జత చేసి బాగా కలిపి 10 రోజుల పాటు మురగ బెట్టి వడకట్టవలయును.

**ఉపయోగములు** - ఈ మిశ్రమాన్ని పిచికారి చేసి పంటలను బూజు తెగుళ్ళు నుండి బ్యాక్టీరియా తెగుళ్ళ నుండి కాపాడకొనవచ్చును. ఈ మిశ్రమాన్ని ముందు జాగ్రత్త చర్యగా తెగుళ్ళు రాక ముందు చల్లుట చాల మంచిది. వారానికి ఒక సారి గాని అవసరాన్ని బట్టి రెండు సార్లుగాని పంట పై పిచికారి చెయ్యాలి. ఈ మిశ్రమం పోషక పదార్థముగా కూడా ఉపయోగపడుతుంది.

## 10. గోమూత్రం, వేపాకు, పొగాకు కషాయం

**తయారు చేయు విధానం** - రాగి పాత్ర గాని, కుండ గాని తీసుకొని దానిలో 10 లీటర్ల గోమూత్రం 3 లీటర్ల రుబ్బిన వేపాకుల పసరు లేక కేజీ వేపగింజల చూర్ణం లేక కేజి వేప పిండి వేసి 10 రోజులు మురగనివ్వాలి. తదుపరి అర కేజి పొగాకు వేసి సగం అయ్యేవరకు మరగ బెట్టాలి. ఈ విధంగా తయారైన ద్రావణాన్ని చల్లార్చి నిల్వ ఉంచుకొనవలయును.

**ఉపయోగములు** - పంటలకు చీడ పట్టినప్పుడు ఈ ద్రావణాన్ని ఉపయోగించాలి.



## 11. పచ్చిమిర్చి - వెల్లుల్లి ద్రావణం

**కావలసిన పదార్థములు** -

| | | |
|---|---|---|
| పచ్చిమిర్చి | - | 7.5 కే.జీలు |
| నీరు | - | 25 లీటర్లు |
| వెల్లుల్లి | - | 1.25 కే.జీలు |
| కిరోసిన్ | - | 625 మి.లీ. |
| సబ్బు | - | 75 గ్రా. |

**తయారుచేయు విధానం** - 7.5 కిలోల పచ్చి మిరప కాయలను తీసుకొని తొడిమెలు తీసి బాగ రుబ్బాలి. ఈ మిరప ముద్దను 25 లీటర్ల నీటిలో ఒక రాత్రంతా నానబెట్టాలి.1.25 కిలో గ్రాముల వెల్లుల్లిని తీసుకొని బాగ రుబ్బి, రాత్రాంత 625 మిల్లి లీటర్ల కిరోసిన్ లో నానబెట్టాలి. ఈ రెండు ద్రావణాలను ప్రత్యేకంగా ఒక గుడ్డ ద్వారా వడకట్టాలి. 75 గ్రాముల సబ్బును ఒక లీటరు నీటిలో కలిపి మూడవ ద్రావణాన్ని తయారు చేసుకొవాలి. అనంతరం ఈ మూడు ద్రావణాలను కలిపి నాలుగు గంటల పాటు ఉంచాలి. తరువాత ఈ మిశ్రమ ద్రావాణాన్ని ఒక గుడ్డ ద్వారా వడకట్టి తగినంత నీటిని కలిపి 200 లీటర్ల పల్చని ద్రావణంగా తయారు చేసుకొవాలి. ఈ 200 లీటర్ల ద్రావణాన్ని ఎకరం విస్తీర్ణంలో పిచికారి చేసుకొవచ్చు.

**ఉపయోగాలు** - గొంగళి పురుగులు, కీటకాలు, రెక్కల పురుగులను అరికట్టుటకు బాగ పని చేస్తుంది. శనగ పచ్చ పురుగు, లద్దె పురుగులను కూడా అరికట్టవచ్చును. స్ప్రే చేసే ముందు 1 లీటరు నీటికి 2 గ్రా. సబ్బు పొడిని కలిపి పిచికారి చేయాలి.

## 12. మజ్జిగ

**కావలసిన పదార్థములు** - మజ్జిగ (పెరుగు 2 లీటర్లు + నీరు 3 లీటర్లు కలిపి తయారు చేసినది)

**తయారు చేయు విధానం** - మజ్జిగను ఒక కుండలో పోసి గాలి చొరకుండా మూత పెట్టాలి. దానిని 15 రోజుల పాటు, మట్టిలో పాతి మురగపెట్టాలి. ఈ విధంగా మురిగిన మజ్జిగకు పులుపు ఉండే రీతిలో తగు మోతాదులో నీరు కలిపి పిచికారి చేయాలి.

**ఉపయోగాలు** - మిర్చి, టమోటో, వంగ మొదలగు పంటలపై వచ్చే రోగాలను అరికట్టవచ్చును. గొంగళి పురుగు, రెక్కల పురుగుల బారి నుండి పంటలను కాపాడవచ్చును.

## 13. గోమూత్రం - వేప - జిల్లేడు - సీతాఫలం - వెల్లుల్లి ద్రావణం

**తయారు చేయు విధానం** - 100 లీటర్ల గోమూత్రం, 7.00 కే.జిల వేపాకు, 7.00 కే.జిల జిల్లేడు ఆకులు 7.00 కే,జిల సీతాఫలం ఆకులు కలిపి 15 రోజులు మురగ బెట్టిన తరువాత 100 గ్రాముల వెల్లులి ముద్దను ఈ ద్రావణంలో కలిపి మరగబెట్టి చల్లార్చి వడకట్టాలి.

**ఉపయోగం** - అర లీటరు మిశ్రమానికి 10 లీటర్ల నీటిని కలుపుకొని అన్ని పంటలకు ఉపయోగించవచ్చును.

## 14. పొగాకు కషాయం

**కావలసిన పదార్థములు** - పొగాకు - పొగాకు కాడలు - 1.00 కే.జి నీరు - 10.00 లీటర్లు.

**తయారు చేయు విధానం** - 1.00 కే.జి పొగాకు గాని, పొగాకు కాడలు గాని తీసుకొని మెత్తని పొడిగా తయారు చేసి 10.00 లీటర్లు నీటిలో కలిపి భాగ మరగ బెట్టాలి. మరగ బెట్టి నప్పుడు ఆవిరి ద్వారా నష్టపోయే నీటిని ఈ మందు ద్రావణానికి నీళ్ళు కలుపుతూనష్టాన్ని తగ్గించుకొవాలి. పొగాకు కషాయం కాఫీ రంగుకు వచ్చినప్పుడు వేడి చేయడం ఆపి, చల్లార్చాలి. (చల్లార్చడానికి 30 నిమిషాలు సమయం పడుతుంది). చల్లార్చిన పొగాకు కషాయాన్ని పల్చటి గుడ్డ ద్వారా వడపోయాలి. వచ్చిన కషాయాన్ని 200 లీటర్ల నీటికి కలిపి పంట పై పిచికారి చేయ్యాలి. ఈ ద్రావణం ఎకరం విస్తీర్ణానికి సరిపోతుంది. పిచికారి చేసేటప్పుడు 2 గ్రాసబ్బు పొడిని 1 లీటరు ద్రావణానికి కలపాలి.

**ఉపయోగాలు** - తెల్ల దోమ, పేను బంక, పచ్చ దోమ, పచ్చ పురుగులను అదుపు చేయవచ్చును. ఒకటి రెండు సార్లు కన్నా ఎక్కువ సార్లు వాడకూడదు



## 15. సీతా ఫలం వృక్షం - సస్యరక్షణ, తెగుళ్ళ నివారణ

**తయారు చేయు విధానం** - 1 లీటరు నీరు + 50 గ్రా. సీతాఫలం ఆకులను మెత్తగా చిక్కని ద్రవంలా మారేవరకూ రుబ్బురోలులో రుబ్బి తరువాత సబ్బు పొడిని కలిపి బాగుగా కలియ బెట్టి పిచికారి చేయవచ్చును. 10 లీటర్ల నీరు + 500 గ్రా.ల సీతాఫలం ఆకులను తీసుకొని బాగా మరిగే వరకూ ఉడక బెట్టాలి. నీరు మొత్తం ముదురు రంగుకు మారిన తరువాత కషాయాన్ని చల్లార్చి వడకట్టి చారెడు సబ్బు పొడి వేసి కలియ బెట్టి పిచికారి చేయవచ్చును.

**ఉపయోగాలు** - రసం పీల్చు పేను బంక, దోమ, దీపపు పురుగుల నుండి కాపాడవచ్చును. ఆకులను తిను లద్దె పురుగులు, గొంగళి పురగులు, కాయ తొలుచు పురుగుల తొలిదశలో నివారణకు వాడవచ్చును. సీతాఫలం గింజల పప్పు పొడిని 1 లీటరు నీటికి 50 గ్రా. పొడి చొప్పున కలిపి ఒక రోజు నీటిలో నాన బెట్టి వచ్చిన ద్రావణాన్ని వడకట్టి పంట పై పిచికారి చేయ్యాలి. సీతాఫలం గింజల నూనె కృత్రిమ కీటక నాశనులకు సమానంగా పని చేస్తుంది. 1.00 లీటరు నీటికి 5 మి.లీ. నూనె, చారెడు సబ్బు పొడి కలపి పంటపై పిచికారి చేయ్యాలి.ఎట్టి పరిస్థితులలోనూ, 4 లేక 5 సార్లు కన్నా ఎక్కువ వాడరాదు. సీతా ఫలం గింజల నూనె ఎలాంటి దశలోనైనా, ఎలాంటి పురుగుల నివారణకైనా వాడవచ్చును. పత్రాల నుండి తయారు చేసిన కషాయం, వారం రోజులకు ఒక సారి పిచికారి చేయ్యాలి.(అవసరానికి మించి వాడరాదు) గింజల నుండి తీసిన కషాయం ప్రతీ 12-15 రోజులకు ఒక సారి పిచికారి చేయ్యాలి. 4 సార్లు కన్నా ఎక్కువ వాడరాదు. సీతాఫలం వృక్ష సంబంధమైన కీటక నాశనులను ముందు జాగ్రత్త చర్యగా ఉపయోగించుట మంచిది. సాయంత్రం వేళల్లో పిచికారి చేయ్యటం మంచిది.

## 16. వేప వృక్షం - సస్యరక్షణ, తెగుళ్ళ నివారణ

వేప మందులు పిచికారి చేయడం వల్ల పురుగులు ఆహారం తీసుకొనలేక ఆకలితో చనిపోతాయి. పురుగులలో గుడ్లు పెట్టే శక్తి సన్నగిల్లుతుంది. వికర్షకాలుగా పని చేస్తాయి(రిపెలెంట్స్) వేప పిండిని యూరియాతో కలిపి వాడితే సుమారు 50% యూరియా ఆదా చేయవచ్చును. వేప పిండిని ఎరువుగా వాడినప్పుడు, అది వేళ్ళకు చెదపురుగులు, నులి పురుగులు, వేరు పురుగులు పట్టకుండా చేసి మొక్కలను కాపాడుతుంది.

వేప నూనె పిచికారి చేయడం వల్ల రసం పీల్చే పురుగులను సమర్థంగా నివారించవచ్చును. వేప పిండి నుండి తీసిన కషాయాన్ని పంటలపై పిచికారి చేయడం వల్ల ఆకులు తినే పురుగులను నివారించవచ్చును. వేప ఉత్పత్తులను మధ్యహ్నం పూట ఉపయోగించరాదు. పెరిగిన పురుగుల పై వేప నూనె ప్రభావం తక్కువగా ఉంటుంది. నూనె తీసిన వేప పిండి కన్నా నూనె కలిపి ఉన్న వేప పిండి వాడితే ఎక్కువ ఫలితం ఉంటుంది. వేప పిండి నుండి తీసిన నూనె బంగారు పసుపు రంగులో ఉంటుంది. పొలంలో సాయంత్రం పూట పైరు పై ఎగిరే రెక్కల పురుగులను గమనించినప్పుడు వేప నూనెను మొదటి సారిగా పిచికారి చేయ్యాలి. పొలంలో ఆకులపై గుడ్లు కనిపించినప్పుడు రెండవ సారి, పిల్ల పురుగులు లార్వ దశలో ఉన్నప్పుడు వేప నూనె మూడవ సారి పిచికారి చేయ్యాలి. పైరు వేసిన 15,30,45 రోజుల తరువాత వేప రసాయనాలు పంట పై పిచికారి చేయవచ్చును. పురుగులు ఆకుల క్రింది భాగంలో గుడ్లు పెడతాయి కాబట్టి ఆకుల కింది భాగం తడిచేటట్లు పిచికారి చేయ్యాలి.

### వేపాకు కషాయం

0.5 కే.జిల వేప ఆకు + 1 లీ. నీటిని కలిపి సన్నని సెగ పై కొద్ది సేపు మరగనివ్వాలి. లీటరు నీరు 200 మీ.లి అయ్యేవరకు మరిగించి, వడకట్టవలయును. వచ్చిన ద్రావణానికి 1 లీ. మంచినీరు కలిని పంట పై చీడ, పీడలు ఆశించక ముందు పిచికారి చేసినచో, పైరు ఆరోగ్యవంతంగా పెరగుతుంది. అన్ని రకాల పురుగులను అదుపులో ఉంచుతుంది. గొంగళి పురుగులు, మిడుతలు దీని ప్రభావం వలన నాశనం అవుతాయి.

### వేప గింజల కషాయం

10 కిలోల వేప గింజలను నూరి ముద్దలుగా చేసి, గుడ్డలో కట్టి 10 లీ. నీటిలో 12 గంటలు నాన బెట్టి గుడ్డను పిండ గా వచ్చే కషాయాన్ని 200 లీ. నీటిలో కలిపి పైరు మీద చల్లినచో గొంగళి పురుగులను అరికట్టవచ్చును.

### వేప పిండి కషాయం

1.00 కిలో వేప పిండి, 5 లీ. నీటిలో వారం రోజులు నానబెట్టి (మధ్యలో రోజూ రెండు సార్లు కలియబెట్టాలి). వడపోయగా వచ్చే ద్రావణాన్ని మంచి నీటితో కలిపి మొక్కలపై పిచికారి చేయ్యాలి. వేప పిండి పొలంలో కీడు చేసే పురుగులను నాశనం చేస్తుంది 5 మి.లీ. వేపనూనెను ఒక లీటరు నీటికి 5 మి.గ్రా సబ్బు పొడితో గాని, శాండోవిట్‌తో గాని కలిపి సస్యరక్షణకు వాడవచ్చును. బియ్యాన్ని ఆశించే పురుగుల నివారణకు ఎండిన వేపాకులు కలపాలి. వేప ఉత్పత్తులు గొంగళి పురుగులను ఆహారం తినకుండా చేస్తాయి. వేప ఉత్పత్తులు చల్లిన మొక్కల భాగములను పురుగులు తింటే పురుగుల పెరుగుదల ఆగిపోతుంది. సీతకోక చిలుకలు గ్రుడ్లు పెట్టటానికి ఇష్టపడవు ఆకులు తినే కాయదొలుచు పురుగుల మీద వేప ఉత్పత్తుల ప్రభావం ఎక్కువ వేప ఉత్పత్తులు సాయంత్రం వేళలలో చల్లుకొనుట మంచిది. వేపనూనె, ఆకుముడుత, పేనుబంక, తెల్లదోమ, కాండము తొలుచు పురుగు నివారణకు వాడవచ్చును.



## 17.కొబ్బరి పొట్టుతో కంపోస్ట్

ఏదైనా ఒక చెట్టు నీడలో 2.00 × 2.00 మీ. కొలతలో నేలను శుభ్రపరిచి, చదును చేసి, నీరు చల్లి, దిమ్మిశాతో గట్టిగా చేయాలి. ఇలా తయారు చేసిన ప్రదేశంలో కొబ్బరి పొట్టు 0.25 మీ.ఎత్తు పరచాలి. పరిచిన కొబ్బరి పొట్టు పై యూరియా - ఎస్.ఎస్.పి లతో తయారు చేసిన ద్రావణాన్ని 5.00 లీటర్లు తీసుకొని అన్ని వైపులా సమానంగా తడిచేటట్లు చల్లాలి. (1.00 కే.జీ.యూరియా + 1.00 ఎస్.ఎస్.పి + 20 లీటర్లు నీరు కలిపి ద్రావణాన్ని తయారు చేసి పెట్టుకోవాలి). తరువాత పశువుల పేడను తీసుకొని నీటిలో కలిపి చిక్కటి ద్రావణం తయారు చేసి కుట్ట పై సమానంగా 25 మి.మీ. మందంతో చల్లాలి. తిరిగి 0.25 మీ. ఎత్తు కొబ్బరి పొట్టు వేసి, దాని పై యూరియా, ఎస్ఎస్.పి ద్రావణాన్ని చల్లి, దాని పై తాజా పేడతో తయారు చేసిన ద్రావణాన్ని చల్లాలి. ఇలా తిరిగి, తిరిగి చేసిన కుప్పను 1.00 మీ ఎత్తుకు తయారు చేసి, గాలి చొరబడకుండా కుప్పను ప్లాస్టిక్ షీటుతో కప్పాలి.

ఇలా తయారు చేసిన కుప్పను వారానికి ఒక సారి పూర్తిగా తిరగతీసి, బాగ కలిపి, తిరిగి కుప్ప కట్టాలి. ఈ విధంగా 7-8 సార్లు కుప్పను వారానికి ఒకసారి చొప్పున తిరగ తీసి కుట్టను తయారు చేయ్యాలి. సుమారు 45-50 రోజులలో కొబ్బరి పొట్టు కంపోస్టుగా మారుతుంది. వారానికి ఒక సారి కుప్పను తిరగ వేయడం వలన కుప్పలోని వేడిని 40° - 60° సి. మధ్య ఉండేట్లు చేయుటేగాక, కొబ్బరి పొట్టు బాగా చికేటట్లు చేయగలము. తరుచూ కుప్పలను తిరగవేయడం వలన గాలి బాగా తగిలి, మంచి కంపోస్ట్ తయారువుతుంది. తగినంత నీరు మాత్రమే ఉపయోగించాలి. ఎక్కువ నీరు ఉపయోగించినచో కుప్పలోని వేడి తగ్గి కంపోస్టు తయారు కాదు. బాగా తయారైన కంపోస్టు నలుపు రంగు కలిగి, మట్టి వాసనతోగాని, వాసన లేకుండా గాని వుటుంది. ఇలా తయారైన కంపోస్టును జల్లెడ సహాయంతో జల్లించినచో చక్కటి కంపోస్టు వస్తుంది. కుప్పలో 60°సి.కన్నా వేడి పెరగినచో కుప్పను తిరగవేయాలి. కుప్పలో వేడి పెరగపోయినచో 5% యూరియా ద్రావణాన్ని చల్లాలి. ఈ విధంగా తయారు చేసిన కంపోస్టు నర్సరీలలో పాటింగ్ మీడియాగా ఉపయోగపడుతుంది.

